- వార్త మెయిన్‌లో

అక్రమ గ్రావెల్ క్వారీని ఆపకపోతే మిషనరీని పగులగొడతాం

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాస్ వార్నింగ్

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 08, జూన్ 2025 8 పేజీలు

ట్రంప్ విధానాలపై ప్రపంచ వ్యాప్త వ్యతిరేకత

- స్వదేశంలో ఉద్యమాలు
- ఆందోళనలో అమెరికాలోని భారతీయులు: ప్రొఫెసర్ కెఎస్ చలం
- ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాల్సిందే కానీ పాకిస్తాన్ తో యుద్ధం వలన సాధారణ పౌరులు చనిపోతారని, ఇరుదేశాలకు నష్టమే అని యుద్ధాన్ని వ్యతిరేకించామని
- ఉగ్రవాదుల అణచివేత కన్నా రాజకీయ లబ్ధి కోసమే మోడీ విధానాలు: సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ

వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నేపథ్యంలో సరళీకరణ, ప్రపంచీకరణలో భాగంగా ఫ్రీ ట్రేడ్ మార్కెట్ కోసగిస్తున్న తరుణంలో ట్రంప్ సుంకాలు పెంచడంతో ప్రపంచ వ్యాప్తంగా కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

సేవా రంగాన్ని అభివృద్ధి చేయాలి అనుకోవడం వల్ల అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య విపరీతంగా పెరుగు పోతుందని చెప్పారు. దీంతో ఉత్పత్తిరంగం దెబ్బతిని సంఘటిత కార్మికుల సంఖ్య తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందనే ఆందోళన వ్యక్త మవుతోంది.

- వార్త మెయిన్‌లో

మామిడి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలి: చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర–చిత్తూరు: మామిడి రైతుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు జిల్లా యంత్రాంగానికి ఓ ప్రకటనలో సూచించారు. మామిడి రైతుల నుంచి తోతాపురిని కొనుగోలు చేయించి, వారికి నష్టం వాటిల్లకుండా చూడాలని జిల్లా అధికారులకు తెలియజేశారు. తోతాపురి మామిడి టన్నుకు రూ.. 12 వేల రూపాయలు ప్రకటించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి ఎంపీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తోతాపురి మామిడికి మద్దతు ధరను 12 వేల రూపాయలగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలోశనివారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని కొనియాడారు.

ప్రభుత్వ ఆశయాన్ని అధికారులు పసిగట్టి, పక్వానికి వచ్చిన మామిడికాయలను మాత్రమే ప్రాసెసింగ్ కంపెనీలకు పంపించే అంశం పై మామిడి రైతులకు అవగాహన కల్పించడంలో హార్టికల్చర్, అగ్రికల్చర్, అసిస్టెంట్లు, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ కు దిగుమతి అయ్యే మామిడి రవాణాను రాష్ట్ర సరిహద్దుల వద్ద నిఘా ఏర్పాటు చేసి, నియంత్రించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు.లఅదే సమయంలో ప్రాసెసింగ్ కంపెనీల వద్ద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, మామిడి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు.

కేంద్రం నుండి పెండింగ్ ప్రాజెక్టుల కోసం

ఎందుకు నిధులు తీసుకురావడం లేదు

- మోడీకి మోకరిల్లుతున్న బాబు, పవన్
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం పై దృష్టి పెట్టకుండా కొత్త ప్రాజెక్టులు తెరపైకి తీసుకురావడం లో అంతర్యం ఏమిటో తెలియజేయాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ

- వార్త మెయిన్‌లో

ముక్కంటి సేవలో సినీనటి వరలక్ష్మి శరత్‌కుమార్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని ప్రముఖసినీనటి వరలక్ష్మి శరత్‌కుమార్ దంపతులు దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా వారు ప్రత్యేక రాహుకేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, బీజేపీ నాయకులు చందు రాయల్, రవి రాయల్, సజ్జ హరీష్, చోటు పవర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోమలలో ఘనంగా బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం లో బక్రీద్ పండుగ ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈద్గాల దగ్గర మత పెద్దలు బోధించిన బోధనలను విన్నారు. తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పొట్టేళ్లను, మేకలను కుర్బానీ చేసి పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బక్రీద్ సందర్భంగా మండలం లోని ఈద్గాల దగ్గర సందడి నెలకొంది. ఈద్గాలో శనివారం ఉదయం ఈద్ నమాజును నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా ఈద్గాలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి, సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు. మానవత్వాన్ని, సహాయసహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు. కుర్బానీ చేసి మాంసాన్ని బంధుమిత్రులతోపాటు పేదలతో పంచుకున్నారు. పండుగకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన బిర్యానీ, శీర్ ఖుర్మా, మటన్ కబాబ్‌లు ముస్లిం కుటుంబాల్లో ఉత్సాహం నింపాయి. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మరియు ముస్లిం ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నాయుడు పేట: సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. ఈ పండుగను ముస్లింలంతా వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-నాయుడుపేట: నర్సారెడ్డి కండ్రిక నుంచి కృష్ణమ నాయుడు కండ్రిగ వెళ్ళే మార్గంలో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటర్ అదుపుతప్పి పడిపోవడంతో యువకుడు మణి (27) మృతి చెందాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వ్యక్తి మరణించినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని నాయుడుపేట అర్బన్ ఎస్సై ఆదిలక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

రైలు ఢీకొని ఒకరు మృతి

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట రైల్వే స్టేషన్లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తిని చంపాలాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. ఒంటి మీద చొక్కా లేదు, బ్రౌన్ కలర్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. సుమారు 35 సంవత్సరాల పైగా వయస్సు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు రైల్వే పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అలిపిరి టోల్ ప్లాజా

- టీటీడీ ఈవో జె.శ్యామల రావు

విశాలాంధ్ర -తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం అలిపిరి టోల్ ప్లాజా సెంటర్ ను అత్యాధునిక తనిఖీ కేంద్రంగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను టిటిడి ఈవో జె.శ్యామల రావు ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ అత్యాధునిక తనిఖీ కేంద్రంగా అలిపిరి టోల్ ప్లాజా సెంటర్ ను మార్చడం వల్ల భక్తులు ఎక్కువ సమయం వేచియుండకుండా వచ్చిన వారికి వచ్చినట్లు స్కానింగ్ చేయవచ్చు, మరింత వేగంగా లగేజీని భక్తులకు అందించవచ్చునని అన్నారు. భక్తుల వాహనాలు, లగేజీని తక్కువ సమయంలో స్కాన్ చేయడం వల్ల సమయం ఆదా అవుతుందన్నారు. ద్విచక్ర వాహనాలు, నాలుగు మరియు ఆరు చక్రాల వాహనాలను మరింత వేగంగా స్కానింగ్ చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. టోల్ ప్లాజాను శాస్త్రీయంగా స్కానింగ్ చేసేందుకు వీలుగా మానవ వనరులు, సాంకేతిక పరిజ్ఞానం, క్యూ మేనేజ్మెంట్, భద్రత, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ, అత్యాధునిక సిసి కెమెరాల ఏర్పాటు, మౌళిక సదుపాయాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ లలో స్కానింగ్ చేసి లగేజీని జాగ్రత్తగా అందిస్తున్న అంశాలను పరిశీలించాలన్నారు. భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేసి తిరుమల చేరుకునే సమయానికి లగేజీ సమాచారాన్ని భక్తులకు అందించే అంశంపై టిటిడి ఐటీ విభాగం, విజిలెన్స్ శాఖ కసరత్తు చేయాలన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా, సమయానికి, వేగంగా, భద్రంగా లగేజీని అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం దివ్యదర్శనం టోకెన్ల జారీ కేంద్రాన్ని అలిపిరికి మార్చాం - టిటిడి ఈవోశ్రీవారి మెట్టు మార్గం ద్వారా కాలినడకన వెళ్ళే దివ్యదర్శనం భక్తులకు టోకెన్లను అక్కడే జారీ చేయడం వల్ల భక్తులు అసౌకర్యానికి గురౌతున్నారనే ఫిర్యాదులు రావడంతో భూదేవి కాంప్లెక్స్ కు తాత్కాలికంగా శుక్రవారం సాయంత్రం నుండి మార్చామన్నారు. శ్రీవారి మెట్టు మార్గం ద్వారా కాలినడకన వెళ్ళే భక్తులకు అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో రోజుకు సరాసరి 5,000 టోకెన్లు జారీ చేస్తున్నామన్నారు. అలిపిరిలో పటిష్టంగా టోకెన్ల జారీ యంత్రాంగం, భక్తులకు సౌకర్యవంతంగా రవాణా సౌకర్యం, భద్రతా ఉందని ఈవో తెలిపారు. శ్రీనివాస మంగాపురంలో టోకెన్లు జారీ చేసేందుకు ఆర్కియాలజీ శాఖ అనుమతులు రాగానే అక్కడ టోకెన్లు జారీ చేస్తామన్నారు. కాలినడకన శ్రీవారి మెట్టుకు వెళ్లేందుకు భూదేవి కాంప్లెక్స్ లో టోకెన్లు పొందేందుకు వచ్చిన భక్తులతో టిటిడి ఈవో మాట్లాడారు. దివ్యదర్శనం భక్తులకు టోకెన్లు జారీలో ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడుగగా, భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో సమీక్ష అనంతరం టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు ఉన్నతాధికారులతో కలిసి అలిపిరి టోల్ ప్లాజా సెంటర్ ను పరిశీలించారు. లగేజీ స్కానింగ్ కేంద్రంలోని అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం భూదేవి కాంప్లెక్స్ లో దివ్య దర్శనం టోకెన్లు జారీని పరిశీలించి, భక్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వి.వీరబ్రహ్మం, సివిఅండ్ ఎస్వో మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, సిఈ టివి సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

పాతూరు మొత్తం నందు వేరుశనగ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం పాతూరునత్తం నందు శనివారం వేరుశనగ విత్తనాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షులు బి యమ్ కిషోర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వేరుశనగ పంటను రైతులందరూ పండించి దిగుబడి పెంచాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి మరియు.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపిపిజిసెట్- 2025 పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏపిపిజిసెట్- 2025 నిర్వహిస్తుంది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి 4 ఏళ్ళ తరువాత తొలిసారిగా పిజిసెట్ నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి వారు అప్పగిస్తూ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు ను కన్వీనర్‌గా నియమించారు. వారు పిజి సెట్ -2025 కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే పిజిసెట్ నిర్వహణకోసం కసరత్తు ప్రారంభించారు. ఏపిపిజిసెట్-2025 ఛైర్మన్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి అయిన ఆచార్య సి. హెచ్. అప్పారావు మార్గదర్శనంలో పిజిసెట్ పనులు వేగంగాసాగాయి. మార్చి నెల 31వ తేదిన రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పిజి కోర్సు చేరే అభ్యర్థులు ఆన్‌లైన్‌ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదలయ్యింది. ఏప్రిల్ 2 నుంచి మే 25 వరకు విద్యార్థులు పిజి చేరేందుకు ఆన్‌లైన్ ధరఖాస్తులు సమర్పించారు. ఈ సంవత్సరం 31సబ్జెక్టులకు పిజి ఎంట్రెన్స్ నిర్వహిస్తున్నారు. జూన్ నెల 9వ తేది నుంచి 12 వ తేదీ వరకు పిజిసెట్ పరీక్షలు షెడ్యూల్ విడుదలయ్యింది. ఈ సందర్భంగా పత్రికా విలేఖరులతో సమావేశం విశ్వవిద్యాలయం అధికారులు ఏర్పాటు చేశారు. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, కన్వీనర్ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు, కో-కన్వీనర్ ఆచార్య సురేంద్ర బాబు, తదితరులు హాజరై ఈ క్రింది అంశాలను వివరించారు. 1.పిజిసెట్-2025 జీవో నెం. 44 ప్రకారం నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరం పిజిసెట్‌లో కొన్ని సబ్జెక్టులను కలిపివేసి విద్యార్థులకు వెసులుబాటు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. (పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, టూరిజం, లైఫ్ సైన్సెస్) ఫలితంగా విద్యార్థులు ఒక్క పరీక్షతో ఏడు సబ్జెక్టులలో సీట్లు పొందే అవకాశం ఉంది. ఇప్పుడు మొత్తం 31 సబ్జెక్టులకు పరీక్షలు జరుగుతాయి. 2.ఇవి పిజి కోర్సులలో చేరే విద్యార్థులకోసం జరిగే ఎంట్రన్స్ పరీక్షలు.వారు డిగ్రీ స్థాయిలో తెలుగు ,ఇంగ్లీషు మాధ్యమాల్లో విద్యను అభ్యసించి ఉంటారు. అందువల్ల రెండు మాధ్యమాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రశ్నా పత్రాన్ని ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో సిద్ధం చేయడం జరిగింది. తెలుగు, ఇంగ్లీషు, సంస్కృతం, హిందీ, తమిళం, ఉర్దూ, భాషా సంబంధిత సబ్జెక్టులు మాత్రమే ఆయా మాధ్యమాల్లో ఉంటాయి. 3.పిజిసెట్-2025 కోసం మొత్తం 25,688 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం అప్లికేషన్స్ తగ్గాయి. దాదాపు 6000 అప్లికేషన్లు తగ్గాయి. 4.ఆంధ్రప్రదేశ్‌లో 17 విశ్వవిద్యాలయాలలో నిర్వహించబడుతున్న 143 ప్రోగ్రామ్స్‌కు దాదాపు 25 వేల సీట్లకు విద్యార్థులను ఎంపిక చేయడానికి పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్షా కేంద్రాలు రాష్ట్రంలోని 13 జిల్లాలతోపాటు, హైదరాబాదు నగరంలో కూడా పరీక్ష నిర్వహిస్తున్నాం. మొత్తం 30 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతాయి. 5.పిజిసెట్-2025 పరీక్షలు జూన్ నెల 9, 10, 11, 12వ తేదీలలో నిర్వహించబోతున్నాం. ప్రతిరోజూ 3 షిఫ్టులలో పరీక్షలు జరుగుతాయి. మొదటి సెషన్ ఉదయం 9 గం. నుంచి 10:30 వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 12:30 నుండి 2 గంటల వరకు, మూడవ సెషన్ సాయంత్రం 4 గంటల నుండి 5:30 వరకు జరుగుతుంది. మొదటి రోజు 17 సబ్జెక్టులు, రెండవ రోజు 7 సబ్జెక్టులు, మూడవ రోజు 5 సబ్జెక్టులు, నాల్గవ రోజు 2 సబ్జెక్టులు మొత్తం 31 సబ్జెలు జరుగుతాయి. 6.ఏపిపిజిసెట్ పరీక్షల షెడ్యూల్ మార్చి 31వ తేదీన ప్రకటించాము. ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలు పరీక్షా పరిశీలకులు వంటి ఏర్పాట్లన్నీ పూర్తిచేశాము. ఇప్పుడు డిఎస్సీ షెడ్యూల్ విడుదలయ్యింది. కొంత మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు రెండు పరీక్షలు ఉన్నాయనే విజ్ఞాపనలు పంపారు. వారికి న్యాయం జరిగే విధంగా జూన్ 9వ తేది ఉదయం జరగాల్సిన ఎంట్రన్స్ పరీక్షను జూన్ 10వ తేదీ మధ్యాహ్నం సెషన్‌కి మార్చడం జరిగింది. ఇక పిజిసెట్ పరీక్షల షెడ్యూల్లో ఎలాంటి మార్పులు ఉండవు. యధాతథంగా జరుగుతాయి. 7.గతంలో లాగానే ఈ సారి కూడా కెమికల్ సైన్స్, లైఫ్‌సైన్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ, మేథమేటిక్స్ వంటి సైన్స్ సబ్జెక్టులలో పోటీ ఎక్కువగా ఉంది. ఇంగ్లీషు, తెలుగు, హిస్టరీ, కామర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ వంటి సబ్జెక్టులలో ఒక మాదిరి పోటీ కనిపిస్తుంది. 8.ఏపిపిజిసెట్-2025 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సమయపాలన పాటించాలి. నిర్దేశిత సమయానికి ఒక్క నిముషం ఆలస్యం అయినా పరీక్షకు అనుమతించరు. దివ్యాంగ విద్యార్థులు మొత్తం 68 మంది పరీక్ష రాస్తున్నారు. వారికి సహాయకులు సిద్ధంగా వుంచారు. 9.ఏపిపిజిసెట్-2025 ఎంట్రన్స్ ఫలితాలను వీలైనంత త్వరగా అంటే జూన్ 25 లోపు ప్రకటిస్తాము. ఆ తరువాత అడ్మిషన్ ప్రక్రియ మొదలవుతుంది. ఈ సమావేశంలో ఏపిపిజిసెట్-2025 కార్యాలయ సిబ్బంది కామేష్, నాగభూషణం, సుకుమార్, డా. వీరభద్ర, డా. ఆచారి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు చిన్న వయసు నుండే ఉత్తమ ప్రతిభ కనబరిచాలి

క్రికెట్‌లో ఎంత రాణిస్తే అంత భవిష్యత్తు ఉంటుంది

సిడిసిఏ జిల్లా అధ్యక్షులు విజయకుమార్

క్రీడాకారులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: డాక్టర్ సతీష్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: క్రికెట్ క్రీడాకారులు చిన్న వయసు నుంచే క్రికెట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లయితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)తెలిపారు. ఫ్రెండ్లీ ఫైటర్స్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో మే 6 నుంచి జూన్ 6 వరకు నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ క్రికెట్ లో చిన్న వయసు నుంచి రాణించినప్పుడే మంచి ప్రతి కనబడచగలరని,అండర్ 12 నుంచి రాష్ట్రస్థాయిలో రాణించగలిగే విధంగా తయారవ్వాలన్నారు. అప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోగలరని సూచించారు. క్రికెట్ లో రాణించాలంటే ప్రాక్టీస్ ఎంతో ముఖ్యమని,ఎంత ప్రాక్టీస్ చేస్తే అంత ఎదుగుదల ఉంటుందని పేర్కొన్నారు. ప్రముఖ గ్యాస్ట్రాలజిస్ట్ డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటూ ధృఢత్వం కలిగి ఉండాలన్నారు. అంతేకాక రన్నింగ్,ఫ్రీ ఎక్సర్‌సైజెస్, వ్యాయామం ఎంతో అవసరమని సూచించారు. ఎఫ్.ఎఫ్.సి.ఏ హెడ్ కోచ్ మస్తాన్ భాష మాట్లాడుతూ యువ క్రికెట్ క్రీడాకారులకు ఉత్తమమైన శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో మే 6 నుంచి జూన్ 6 వరకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపులో దాదాపు 150 మంది క్రీడాకారులకు క్రికెట్ శిక్షణతో పాటు వ్యాయామంలో మెలకువలు, ఆట తీరు మెరుగుపరుచుకునే విధివిధానాలను తెలియజేయడం జరిగిందని తెలిపారు. అంతేకాక 150 మంది క్రీడాకారులను 10 టీములుగా ఏర్పాటు చేసి ఒక టోర్నీ నిర్వహించి దాదాపు 23 మ్యాచ్ లు ఆడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎక్కువ మ్యాచులు ఆడడం వలన మరింత గొప్పగా రాణించగలరని ఆయన సూచించారు. ఈ మ్యాచ్లలో సెంచరీ కొట్టిన క్రీడాకారులే కాక, ఒకే మ్యాచ్ లో 6 వికెట్లు తీసిన క్రీడాకారులు కూడా ఉన్నారని కోచ్ పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది సిరీయస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్,బెస్ట్ ఫీల్డర్, బెస్ట్ క్యాచ్ అవార్డులు కూడా ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా క్రీడాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్, టోపీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిడిసిఏ జాయింట్ సెక్రెటరీ సతీష్ కుమార్ యాదవ్, ఈసీ మెంబర్లు వెంకటరమణ, ప్రకాష్, క్రికెట్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందధామానికి పేరం భారీ విరాళం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి పట్టణం నందు నూతనంగా నిర్మిస్తున్న గోవింద ధామంకు ప్రముఖ వ్యాపారవేత్త పేరం హరిబాబు తన వంతుగా ఈ బృహత్కర కార్యక్రమానికి 10,11,116 రూపాయలు విరాళం ప్రకటిస్తూ దానికి సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నానికి అందజేసారు. విరాళం అందించిన దాత పేరం హరిబాబుకు ఎంఎల్ఏ పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందధామం కమిటీ అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భారీ వ్యయం తో కూడుకున్న ఈ గోవింద ధామం సాకారానికి ధాతలు విరివిరిగా విరాళాలు ఇచ్చి ఈ పుణ్య కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

మ్యాన్యువల్ బదిలీలు చేపట్టాలి

విశాలాంధ్ర-గూడూరు: ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు మాన్యువల్గా చేయాలని వెబ్ కౌన్సిలింగ్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వెబ్ ఆప్షన్ల ద్వారా బదిలీలను నిలుపుదల చేయాలని నినాదాలు చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ గత నెలలో ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ అధికారులతో జరిగిన చర్చల్లో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల కు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేస్తామని హామీ ఇచ్చిందని అయితే నిన్నటి రోజున వెబ్ ఆప్షన్ల తీసుకోవాలని మెసేజ్లు పంపించారని తెలిపారు. దీన్ని ఉపాధ్యాయ సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సోమవారం అన్ని జిల్లా కేంద్రాలలో డీఈఓ కార్యాలయాల ముట్టడిని నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-గూడూరు: త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీదు సందర్భంగా గూడూరు పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ విశిష్టతను మత పెద్దలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పెద్దల సమాధులను సందర్శించి వారిని స్మరించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘాలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా చంద్రశేఖర్

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రభుత్వ హస్పిటల్ నూతన సూపరింటెండెంట్‌గా డాక్టర్ జె.చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు గతంలో ఇన్చార్జి సూపరింటెండెంట్ గా పనిచేసిన కృష్ణ కాంత్ ప్రస్తుతం అనంతపురం మెడికల్ కాలేజీలో ఎండిగా పనిచేసి తర్వాత పదోన్నతి పై పుత్తూరు ప్రధాన వైద్యాధికారిగా పదవి బాధ్యతలు తీసుకున్నారు. నూతన సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జె.చంద్రశేఖర్ కు సిబ్బంది కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ అన్నాదొరై, టీబీ సూపర్వైజర్ తిరుమలయ్య, నవీన్, ల్యాబ్ టెక్నీషియన్ సోము తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయం హర్షించదగ్గ విషయమే

వీరంగారి రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఇతర పార్టీల నాయకులను టీడీపీలోకి చేర్చుకునేముందు తప్పని సరిగా వారి గురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి. వారి గురించి పూర్తిగా కేంద్ర కార్యాలయం విచారణ చేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని పార్టీలోకి ఆహ్వానించాల్సి ఉంటుంది. ఈ విషయంను తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాలలో ఉన్నటువంటి నాయకులు అందరూ గమనించగలరంటూ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు ప్రకటన చేయించడం హర్షించదగ్గ పరిణామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జెడ్ పి టి సి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి తెలిపారు. ఆయన వాదనను పార్టీలోని నాయకులు కార్యకర్తలు ఆహ్వానిస్తున్నారు. ఇలాంటి నిర్ణయం ఇటు పార్టీ కి అటు నాయకులుకు శ్రేయస్కరం అని ఆయన సమర్థించారు.

స్పోర్ట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రభుత్వ స్టేడియం నందు 15 ప్రభుత్వ పాఠశాలకు ఎం.ఈ .ఓ రావుఫ్ స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో క్రీడాకారుల కోరిక మేరకు స్టేడియం లో నూతన గ్యాలరీ, ఓపెన్ జిమ్, ప్రహరీ గోడలకు పెయింటింగ్ వేసి స్టేడియంని అభివృద్ధి చేయడం జరిగిందని అందుకు క్రీడాకారులందరూ కూడా ఎమ్మెల్యే ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారన్నారు.ప్రభుత్వ స్పోర్ట్స్ కిట్స్ ను అందించడం శుభపరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, సుమన్ రెడ్డి, శర్మ, వెంకటేశ్వర్లు, లవ కుమార్, రవూఫ్, పీడీలు కోటేశ్వరయ్య, శ్రీనివాసులు, పి వెంకటరమణ, చంద్ర, చిన్న, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగతో ఆరోగ్యకరమైన జీవన విధానం

విశాలాంధ్ర-పుత్తూరు: యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, యోగా ఆరోగ్యకరమైనటువంటి జీవన విధానం అని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు జూన్ 21వ తారీకు అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యోగాంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు లో యోగాంధ్ర అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను భారత ప్రభుత్వం ప్రపంచానికి తెలియచేయడం జరిగిందని, యోగా వల్ల శారీరక ధృఢత్వం సౌష్టవం తో పాటు,ఏకాగ్రత కూడా పెరుగుతుందని అనేక రకాల శారీరక రుగ్మతలు తొలగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరయ్య, వి.వీరయ్య, టి.నరసింహులు,ఏ దేవకి, ఏ నాగేశ్వరావు, సి కృష్ణయ్య, డాక్టర్ పి సుజానా డాక్టర్ పి.వెంకటేశన్ తదితర అధ్యాపకులు విద్యార్ధిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాల తో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-దొరవారి సత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని ఉచ్చూరు గ్రామానికి చెందిన చిత్తూరు మునీంద్ర (25) ఈ నెల 3 తేదీన తడ కండ్రిగ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి వృద్ధులు అయినా తల్లిదండ్రులు వీరితో పాటు మతిస్థిమితం లేని ఇద్దరు చెల్లెళ్లు కూడా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సుళ్ళూరుపేట ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారు శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితోపాటు గ్రామస్తులు ఉన్నారు.

వేరుశనక్కాయలకు టోకెన్లు పంపిణీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని పుదిపట్ల, కొండయ్య గారి పల్లి, లద్దిగం. గ్రామపంచాయతీ లకు చెందిన రైతులకు వేరుశెనగ కాయల టోకన్స్ పుదిపట్ల జడ్పీ హైస్కూల్లో తెలుగుదేశం నాయకులు వినోద్ కుమార్ రెడ్డి అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు పంచాయతీల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పండుగను పురస్కరించుకుని ముస్లింలు ఈద్గాలకు వెళ్లారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ ప్రాధాన్యత గురించి మత గురువులు వివరించారు. వారు ధార్మిక ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగం వివరించారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ వేడుకల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమార్థం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని.. సంబంధిత మంత్రులతో మాట్లాడి ఆ నిధులను తీసుకు వచ్చి శ్రీకాళహస్తిలోని మైనార్టీల ప్రార్థనా మందిరాలు, మసీదులు, షాదీ మహల్ లులు నూతన హంగులతో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి నియోజకవర్గంలో ఉర్దూ పాఠశాలలు ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ చేపడతామన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు బీఎస్ అక్రమ్, ముక్తినయీామ్, ఖాజీ మున్నాభాయ్, నూరుల్లా, అంజద్ భాషా, రెహనా, నాయకులు మునిరాజా నాయుడు, షాకీర్ అలీ, జిలానీ భాషా, ఖాదర్ బాషా, షఫీ, మస్తాన్, అస్మత్, బషీర్, అబ్దుల్ కరీం, సీఎస్ మస్తాన్, మీర్జా, షఫీ, షాజిద్, ఖాదర్ వలీ, కరీం, మీర్జా, ముజీబ్, మీర్జా ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-పుంగనూరు: సామాజికవేత్త టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష పట్టణంలోని ఈద్గా మైదానంలో పట్టణానికి చెందిన ముస్లిం సోదరులతో కలిసి బక్రీదు పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రతి ఒక్కరిని అలింగనం చేసుకుని స్నేహభావాన్ని పెంపొందించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతికగా నిర్వహించుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్ త్యాగబుద్ధిని నిజమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులు అవుతారని తెలియజేస్తుందన్నారు. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించే వారే నిజమైన దైవ భక్తులుగా చెప్పవచ్చున్నారు హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందు సాగాలని ఈ బక్రీద్ పండుగ ప్రతి ఒక్కరికి తెలియజేస్తుందన్నారు ప్రతి ఒక్కరు బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర-చంద్రగిరి: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని కారు లోని ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించి డ్రైవర్ తమ వాహనాల రికార్డులను వెంట ఉంచుకొని ప్రయాణించాలని చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి సూచించారు. చంద్రగిరి లో తరచూ తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులు కు అవగాహన కల్పిస్తున్నారు. రికార్డు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని, జరిమానాల విధిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ దారణ చేసి ప్రమాదాల నుండి సురక్షితంగా బయటపడాలని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఆయన కఠినంగా చట్టపరంగా చర్యలు తీసుకొంటున్నారు. మండలం గురించి పూర్తి అవగాహన కలిగే లోపే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు బదిలీ చేస్తుండటం పట్ల స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సి.ఐ. సుబ్బరామిరెడ్డి బదలీ వార్త అనధికారికంగా హల్ చేస్తుండటం తో పేద ఫిర్యాదు దారులు మధనపడుతుండటం విశేషం. అనతి కాలంలోనే ఆయన ఎన్నో కేసులు పరిష్కరించినట్లు సమాచారం. ఒక్క సిఐ అనే కాకుండా మండల అధికారులును కొద్దిరోజులు ఆ స్థానంలో కొనసాగిస్తే ప్రజలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని స్థానికులు వాపోతున్నారు.

ముస్లిం సోదరులకు రాకేష్ కిరణ్ బక్రీద్ శుభాకాంక్షలు



విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం సత్యవేడు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు చిత్తూరు ఉమ్మడి జిల్లా క్రియాశీల కార్యదర్శి టి రాకేష్ కిరణ్ బక్రీద్ పండుగ (ఈద్ - ఉల్ - అధా) శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం టి.రాకేష్ కిరణ్ విలేకరులతో మాట్లాడుతూ శనివారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగను భక్తి శ్రద్ధలతో సంతోషంగా, సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ త్యాగానికి (ఈద్ - ఉల్ - అధా) దాతృత్వానికి ప్రతీక అని, ముస్లీం సోదరులు జరుపుకునే ముఖ్యమైన పండుగ అని వైకాపా చిత్తూరు ఉమ్మడి జిల్లాలు క్రియాశీల కార్యదర్శి టి రాకేష్ కిరణ్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

అమ్మవారి సేవలో మహిళా కమిషన్ చైర్ పర్సన్

మహిళా సాధికారతకు నిరంతరకృషి: నల్లాని రాజేశ్వరి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రసాద్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళల ఆత్మగౌరవ పరిరక్షణకు సమిష్టికృషి సాగించాలని ప్రముఖ సామాజికవేత్త, కేంద్ర ప్రభుత్వ “రాజ్యమహిళా సమ్మాన్” అవార్డు గ్రహీత నల్లాని రాజేశ్వరి విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత సాధన దిశగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. శనివారం తిరుపతి పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను రాజేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా. శైలజకు దుశ్శలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. బాలికా విద్య, బాలలహక్కుల పరిరక్షణ, మహిళా సాధికారత తదితర అంశాలపై తాను రాసిన వ్యాసాల సంపుటి “సాధికారత” పుస్తకాన్ని రాజేశ్వరి అందజేశారు. మూడు దశాబ్దాలుగా తాను చేస్తున్న కృషిని వివరించారు. బహుముఖ సేవలందిస్తున్న రాజేశ్వరిని డాక్టర్ శైలజ ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో కలుసుకుని పలు విషయాలపై చర్చించారు.

బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద నమాజ్ చేసిన ముస్లిం సోదరులు

విశాలాంధ్ర-పుత్తూరు: స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం. అన్ని గుణాల కన్నా దానగుణమే ఉత్తమమన్నది బక్రీద్ సారాంశం. హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. కార్యక్రమం లోనగరి నియోజకవర్గ మైనార్టీ సెల్ టిడిపి అధ్యక్షులు. రఫీ అహ్మద్ గెట్ పుత్తూరు మసీదు మస్జిద్ ఏ ముఖద్దస్ ముతవల్లి మహమ్మద్ గౌస్, నగరి నియోజకవర్గ నగిరి నియోజకవర్గ అధికార ప్రతినిధి చాను చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కే. షబ్బర్. హమీద్ భాష నగరి నియోజకవర్గం టిడిపి తెలుగు యువత ఆర్గనైజ్ సెక్రెటరీ యూనిస్. తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు 30 మందికి పౌష్టికా హారాన్ని మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యకులు కడి వేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా డాక్టర్ సి.ఆర్.రెడ్డి ఆరోగ్య సంజీవని అనే కార్యక్రమం ద్వారా డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి సహకారాలతో నిర్వహిస్తున్న మన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పాజిటివ్ నెట్వర్క్ ప్రెసిడెంట్ ధనుర్జ, డాక్టర్ హరీష్ రెడ్డి, సాయి, శ్రీనివాసులు, రామ్మోహన్ రావు, రాధయ్య, ప్రభాకర్, పురందర రాజు, వెంకటేశ్వర రావు, పి.శ్రీనివాసులు, పెంచలయ్య, కృష్ణా రెడ్డి, మల్లికార్జున్, నాగరాజు పాల్గొన్నారు.

షైనింగ్ స్టార్స్ అవార్డులకు మాస్టర్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సత్యవేడు: పదవ తరగతి 2025 పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన సత్యవేడు మాస్టర్స్ స్కూల్ విద్యార్థులు పలువురు షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపికైనట్టు స్కూల్ అధినేతలు చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఎంపికైన వారిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి లోహిత్ 600 మార్కులు గాను 590 మార్కులు సాధించడం జరిగింది. పరీక్షా ఫలితాలకు సంబంధించి రీవెరిఫికేషన్లో నియోజకవర్గంలోని విద్యార్థి లోహిత్ టాపర్గా నిలిచారు. ఈ విద్యార్థితోపాటు మాస్టర్ స్కూల్ విద్యార్థులు రెండవ స్థానం సాధించిన తేజాసాయ్ వికాస్ 600 మార్కులకు 581,మూడవ స్థానంలో విద్యార్థి మిత్రవింద 578 మార్కులు,నాలుగవ స్థానంలో విద్యార్థి జయంత్ 577మార్కులు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 9వ తేదీన సోమవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులను అందుకోనున్నారు. అవార్డుల కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి మెడల్, ప్రశంసాపత్రం, 20000 రూపాయలు నగదు అందజేయనున్నారు. కాగా అవార్డు గ్రహీతలకు మాస్టర్స్ స్కూల్ యాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి. శ్రీనివాసుల రెడ్డి,ఉపాధ్యాయులు పలువురు అభినందనలు తెలిపారు.

సత్యవేడు ఆర్టీసీ బస్సుల్లో అలంకారప్రాయంగా 'గిఫ్ట్ బాక్స్'

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ఆర్టీసీ డిపో సంబంధించిన బస్సుల్లో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్సులు అలంకారప్రాయంగా మారినట్టు పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆటోలు వైపు ప్రయాణికులు మొగ్గుచూపుకుండా ఆర్టిసి బస్సులోనే వెళ్లేల చేసి ఆదాయాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ఆర్టీసీ సంస్థ గిఫ్ట్ స్కీమును గతంలో ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో సత్యవేడు డిపోకు సంబంధించిన అన్ని బస్సుల్లోనూ గిఫ్ట్ బాక్సులను సంబంధించిన ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సు ఎక్కే ప్రయాణికులు వారి గమ్యస్థానానికి చేరుకోగానే టికెట్ను గిఫ్ట్ బాక్స్ లో వేస్తారు. వీటన్నింటి టికెట్లను సేకరించి నెలకు ఒకసారి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో డ్రా పద్ధతిలో ముగ్గురిని ఎంపిక చేయడం జరుగుతుంది. అనంతరం డ్రా పద్ధతిలో ఎంపికైన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులను ఆర్టీసీ సంస్థ ప్రదానం చేస్తుంది. అయితే ప్రస్తుతం సత్యవేడు ఆర్టీసీ డిపోలో సంబంధిత డిపో మేనేజర్ వెంకటరమణ గిఫ్ట్ స్కీమ్కు తిలోదాకాలు ఇవ్వడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. పైగా గిఫ్ట్ స్కీంపై అప్పుడప్పుడు పత్రిక ప్రకటనలు ఇచ్చి రెండు మూడు నెలలకే చేతులెత్తడంపై ప్రయాణికుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ గిఫ్ట్ స్కీం లేనట్లయితే బస్సుల్లో గిఫ్ట్ బాక్స్ తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

ఎంఓయు అమలు చేయకపోతే పోరాటం తప్పదు

ఏఐటియుసి నేతలు హెచ్చరిక

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న ఎం ఓ యు ప్రకారం అమలు చేయాలని ఏ.పీ. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు కే.వెంకటేష్, ఏ.రాధ, సి.జయచంద్ర నాయకత్వంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుద్యోగుల సంఘ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ మూర్తి, ఏ.పీ.మెడికల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి చంద్ర, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్ నాగరాజు లు మాట్లాడుతూ గతంలో ఉన్న టి డి పి ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని 33 సంవత్సరాల కు అపోలో సంస్థకు లీజు కు ఇచ్చిన సందర్భంలో ప్రభుత్వానికి,అపోలో యాజమాన్యానికి ఒక ఎం ఓ యు ఒప్పందం కుదిరింది ఆ యొక్క ఒప్పందం ప్రకారం అమలు చేయకపోవడంతో ఈ నాటికి వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న వైద్య ఉద్యోగుల బదిలీల విషయంలో ఇబ్బందులకు గురి అవుతున్నారని తీవ్రంగా విమర్శించారు, గతంలో కూడా వైద్య ఉద్యోగుల ట్రాన్సఫర్ విషయంలో ఆన్లైన్లో సిస్టంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లో వివిధ కేటగిరీలకు సంబంధించిన ఖాళీలు ఎన్ని ఉన్నాయి తెలియకపోవడం వైద్య ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారని ఆనాడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడంతో సమస్య పరిష్కారం అయిందని తెలిపారు ప్రస్తుతం జరుగుతున్న ట్రాన్సఫర్ విషయంలో వైద్య సిబ్బంది ఎవరైనా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి ట్రాన్స్ఫర్ కావాలన్నా, సిస్టం చూపించకపోవడం శోచనీయం మన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి నుండి పోవడం తప్ప రావడం లేని పద్ధతుల్లో సిస్టం క్లోజ్ లో ఉన్నదని ఆవేదన చెందారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఇతర ఆసుపత్రి నుండి చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రి బదిలీ కావడానికి సిస్టంలో పొందుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి పోరాటం చేయక తప్పదని నాయకులు హెచ్చరించారు నిరసన అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ సంధ్య కు యూనియన్ నాయకత్వం వినతి పత్రం సమర్పించారు. నిరసన కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే వెంకటేష్ జిల్లా కార్యదర్శి ఏ.రాధ, చిత్తూరు బ్రాంచ్ అధ్యక్షులు సి.జయ చంద్ర, స్టాఫ్ నర్సులు సి.హేమలత, విజి సరిత, ఏ.హేమలత, బి.లక్ష్మి, సుకుమారి, అంబికా, వరలక్ష్మి ఫార్మసిస్ట్ సునీత,ధనలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఆముదాలవలస ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, స్థానిక టీడీపీ నేతలు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగభూషణ యాదవ్, టీడీపీ నేతలు కన్నలి ప్రతాప్ రెడ్డి, దుర్గా ప్రసాద్, బాలాజీరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన తేజ్ గణేష్, కుటుంబ సభ్యులు రూ. 1,00,116 విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.వ ఆరికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్మాలిక్, సూపరింటెండెంట్ నాగభూషణం, పీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

బక్రీదు పండుగ త్యాగానికి ప్రతీక

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో అనేక ప్రదేశాలలో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కడపనత్తం లక్కనపల్లి నెల్లిపట్ల బేలుపల్లి దేవదొడ్డి తీర్థం తదితర ప్రాంతాలలో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పురవీధుల నుండి ఈద్గా మైదానము చేరుకున్నారు. నమాజును ముగించుకుని ఖురాన్లోని విషయాలను చర్చించుకుంటూ ముసల్మాన్ అంటే భగవంతునిపైనా నమ్మకం పెట్టేవాడని త్యాగానికి ప్రతిరూపమని ఈ సందర్భంగా అనేక మంచి విషయాలను గురువులు బోధించడం జరిగినది. అనంతరం త్యాగానికి ప్రతీక అయిన ఈ పండగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుతున్నారు. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు గౌరవభావంతో ఈద్ ముబారక్ తెలియజేయడం జరిగినది.

సీడీపీవోగా రాజేశ్వరి

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోగా కె. రాజేశ్వరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా పుంగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు నుంచి ఈమెను ఇక్కడకు పంపారు. ఇక శ్రీకాళహస్తి సీడీపీవోగా విధులు నిర్వహిస్తున్న బి. శాంతిదుర్గను శాంతిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టుకు బదిలీ చేశారు.

9న బోయకొండ వద్ద యోగాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-చిత్తూరు: చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద సోమవారం యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా పర్యటకశాఖ అధికారిని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ పై వివిధ శాఖల అధికారులు ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లు తో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రాంతాలలో యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా ఇదివరకే కాణిపాకం, పులిగుండు నందు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, సోమవారం చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద ఉ.7 గం.ల నుండి ఉ.8 గం.ల వరకు కార్యక్రమ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో భాగస్వాములై విజయ వంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్ తెలిపారు.

రాష్ట్ర ప్రతిభ అవార్డులకు మదర్ థెరిసా విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-గంగవరం: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు వారు విడుదల చేసిన ప్రతిభ అవార్డ్స్ లిస్టులో మథర్ థెరిస్సా విద్య సంస్థకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ డా. యం.రవీంద్రబాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో యంపిసి గ్రూపుకు చెందిన సాయిబ్రింధ 1000 మార్కులకు గాను 990 మార్కులు, అదే గ్రూపుకు చెందిన భాను 1000 మార్కులకు గాను 989, యంఈసి గ్రూపుకు చెందిన గౌసియ భాను 1000 మార్కులకు గాను 979 సాధించారు. వీరికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు విజయవాడలో ప్రతిభ అవార్డులను అందించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి మరియు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

యోగాంధ్ర కార్యకరమ ఏర్పాట్లు పరిశీలించిన గౌరీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోనిప్రముఖ శక్తి క్షేత్రమైన బోయ కొండ గంగమ్మ పరిసర ప్రాంతాల్లో జరిగే కార్య క్రమానికి స్థల పరిశీలన ఏర్పాట్లు భద్రత చౌడేపల్లి మండలంలో 9న జరగనున్న యోగాంధ్ర కార్యమం లో భాగంగా ఏర్పాట్లు పరిశీలించిన ఏపీ టూరిజం డిటిఓ గౌరి, సీఐ రాంభూపాల్,ఎస్సై నాగేశ్వర్ రావు మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి. బోయకొండలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం లో వెయ్యి మంది సభ్యులతో యోగా కి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పరిశీలించారు.

ఉపాధిహామీ మేట్లకు గౌరవ వేతనం ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలం పుదిపట్ల పంచాయతీలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ఉపాధి కార్యాలయం నుండి పనిముట్లు, తాగునీరు, నీడ ఏర్పాటు చేసుకోవడానికి పట్టాగానే మజ్జిగ ప్యాకెట్లు ఏవి గాని ప్రభుత్వం ఇవ్వలేదని అక్కడ కూలీలు వాపోతున్నారు అందులో భాగంగా మేట్ల కూడా గౌరవవేతనం ఇవ్వాలని, అక్కడ ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ ని పర్మినెంట్ చేయాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే పుంగనూరు ఏఐటియూసి గౌరవ అధ్యక్షులు పి వెంకటనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

ఏపి ప్రభుత్వం ప్రకటించిన నాలుగు అవార్డులను దక్కించుకున్న శ్రీ లక్ష్మీ నరసింహ విద్యార్థులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం లోని శ్రీ లక్ష్మీనరసింహ హైస్కూల్ విద్యార్థులు ఏపీ ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ అవార్డులో ఆరు అవార్డులకు నాలుగు అవార్డులు శ్రీ లక్ష్మీనరసింహ కైవసం చేసుకుని మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంతటి విజయాన్ని పాఠశాలలకు అందించిన విద్యార్థులు విశ్వవిష రాయల్ 580, మోహిత్ సాయి 573, నాగేశ్వరి 568, మోహిత్ రెడ్డి 552, అవార్డులు కైవసం చేసుకున్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యార్థుల పాఠశాల డైరెక్టర్లు అభినందించారు.అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లత, పాఠశాల డైరెక్టర్లు దిలీప్, ధనంజయ రెడ్డి, వెంకటేష్ పురుషోత్తం పాల్గొన్నారు.

పగలే వెన్నెల.. పగటి పూట ఆరని విద్యుత్ దీపాలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని చాలాకాలం గ్రామ పంచాయతీ, జంగాలు పల్లి నందు పగలే వెన్నెలా అన్నట్లుగా వీధి లైట్లు పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. ఈ విధముగా వెలగడం వలన గ్రామ పంచాయతీ కి విద్యుత్ చార్జీల భారం పడుతుంది. కాబట్టి సంబంధిత అధికారులు సదరు వీధి లైట్లు కు స్విచ్ కనెక్షన్లు ఇస్తే బాగుంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - గంగవరం : ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ మరియు ఇంప్రూవ్మెంట్ పరీక్షల ఫలితాలలో సాయి శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ముఖ్యంగా బైపిసి గ్రూపు నందు హారిక రెడ్డి మరియు ఇక్రా అను ఇద్దరు విద్యార్థినులు (435/440) మార్కులను సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు ను మరియు పలమనేర్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరిద్దరి తర్వాత ఇదే గ్రూపు నందు తౌఫిక్ మరియు శశికళ అను ఇద్దరు (434/440) మార్కులు సాధించారు. ఇంకా సీఈసీ గ్రూపు నందు మనీషా అను విద్యార్థిని (491/500) మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన ర్యాంకును సాధించింది. మరియు ఎంపీసీ గ్రూపుకు చెందిన దేవి శ్రీ మరియు జాహ్నవి అను ఇద్దరు విద్యార్థినిలు (465/470) మార్కులు మరియు ఎంఈసి గ్రూపు నందు కీర్తి అను విద్యార్థిని (483/500) మార్కుల సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన ర్యాంకును సాధించారు. ఇంకా కళాశాలకు చెందిన చాలామంది విద్యార్థినీ విద్యార్థులు వారికి మార్చి నెలలో వచ్చిన మార్కుల కన్నా ఈసారి ఇంకనూ ఎక్కువ మార్కులను సాధించారు. ఇంతటి మార్కులను మరియు ఉత్తీర్ణత శాతాన్ని సాధించడంలో కృషిచేసిన అధ్యాపకులందరినీ కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్ని గ్రూపులలోనూ అత్యుత్తమమైన మార్కులు, ఉత్తీర్ణత శాతాన్ని సాధించడమే కాకుండా ప్రతిసారి లాగే ఈసారి కూడా ప్రతిభ అవార్డుల పట్టికలోనూ విద్యార్థులను ఎంపిక అయ్యేలా చేసి పలమనేర్ లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులను తమిళనాడు, బెంగళూరు మరియు బయట రాష్ట్రాలలో ఉన్న పేరెన్నిక గన్న యూనివర్సిటీలలో సీట్లు సాధించేలా చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల. గత 11 సంవత్సరాలుగా కళాశాల యాజమాన్యమే అధ్యాపకులుగా స్థాపించిన ఈ సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల పైన నమ్మకం ఉంచి మీ పిల్లలను చేర్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్న తల్లితండ్రులందరికీ కళాశాల యాజమాన్యమైన ఎంవిఆర్ రెడ్డి, కిషోర్ కుమార్, ప్రమోద్ కుమార్ లు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతిభ అవార్డులు కు ఎంపికైన శ్రీవాణి, మధు కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-పలమనేరు: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు వారు విడుదల చేసిన ప్రతిభ అవార్డ్స్ లిస్టులో మధు మరియు శ్రీవాణి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన ముగ్గురు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో బైపిసి గ్రూపుకు చెందిన ఎస్.అల్బిన్ 1000 మార్కులకు గాను 989 మార్కులు, ఎంపీ సి గ్రూప్ కి చెందిన మోక్షజ్ఞ 1000 మార్కులకు గాను 983 మార్కులు, సి ఈ సి గ్రూప్ చెందిన 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించారు. వీరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విజయవాడలో ప్రతిభ అవార్డును అందించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి గారు మరియు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

వివిధ పంటలలోలాభసాటిటి సాగుకోసం సూచనలు



విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలలోని దుర్గసముద్రం రైతు సేవా కేంద్రలో కలికిరి,కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.కె. మంజుల ఆధ్వరంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యసాయాధికారిణి వి.జ్యోతమ్మ మాట్లాడుతూ వేరుశనగలో అధిక దిగుబడుల కోసం పాటించాల్సిన పద్ధతులైన విత్తన మోతాదు, విత్తనం శుద్ది,కలుపు నివారణ, యూరియా, సూపర్ ఫాస్పేట్, పాటూష్, జిప్సం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.డా? వై. పీరు సాహెల్ (సస్య రక్షణ విభాగు శాస్త్రవేత్త, రైతులు అడిగిన టమోటలో వడలు తెగులు నివారణ చర్యలు వివరించారు.వడలు తెగులు నివారణగా ట్రైకోడర్మా 2 కిలోలు మరియ 100 కిలోల పశువుల ఎరువులో కలిసి ఆఖరి దుక్కులో వేయాలని,పంట దశలో వున్నపుడు ట్రైకోడర్మా ఒకలీటరు 200లీటర్ల నీటిలో కలిపి మొక్క మొదళ్ళు తడిచేటట్లు పోయలని సూచించారు.సెరికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ రమణ మాట్లాడుతూ పట్టు పురుగులు పెంపకం లో ప్రభుత్వం ఇస్తున్నట్లు వంటి పథకాలను గురించి వివరించారు.అలాగే సబ్సిడీ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ సహాయకులు నవీన్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ నంద కుమార్, రైతులు, పాల్గొన్నారు.

అమరావతి వేశ్యల రాజధానిగా మాట్లాడిన కృష్ణమరాజు క్షమాపణలు చెప్పాలి

తెదేపా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాదూరు లతా సుబ్రమణ్యం రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: సభ్య సమాజం తలదించుకునేలా సాక్షి టీవీ ఓ డిబేట్ లో అమరావతి వేశ్యల రాజధాని అని మాట్లాడిన కృష్ణమరాజును తక్షణం అరెస్టు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాదూరు లతా సుబ్రహ్మణ్యం రెడ్డి డిమాండ్ చేశారు. మహిళలను కించపరిచే విధంగా చిత్రీకరించడం ఏ విధంగా భావ్యం కాదని ఆడదే లేకపోతే మగ పురుషులు ఎక్కడి నుంచి వచ్చారు, ఆ ఆడది ఆదిపరాశక్తిగా కన్ను తెరిస్తే ప్రపంచమే దగ్నం అయిపోతుందని సాక్షి టీవీ డిబేట్ లో పాల్గొన్న కృష్ణమరాజు, యాంకర్ కొమ్మినేని పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఇది ఏ మాత్రం సమంజసం కాదు మీ యాజమాన్యాన్ని మీరు హెచ్చరించి సక్రమమైన మార్గంలో పెట్టుకోవాలని హితవు పలికారు. ఎవరితో పెట్టుకున్నా పర్వాలేదు కానీ మహిళలతో పెట్టుకుంటే మాత్రం పుట్టుగతులు ఉండవని హెచ్చరించారు. మీ పరిపాలనలో మహిళలు ఎన్ని బాధలు పడ్డారు ఈరోజు ఎంత సంతోషంగా ఉండారన్న నిజం జగమెరిగిన సత్యమే అది గుర్తుంచుకోండని ఓ ప్రకటనలో ఆమె హెచ్చరించారు. మహిళలపై అనుచితంగా మాట్లాడిన కృష్ణమరాజు రాజధాని మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో మహిళల సత్తా ఏమిటో చవిచూడాల్సి వస్తుందన్నారు. వివిఆర్ కృష్ణమరాజు మీరు కూడా ఒక తల్లి (మహిళ) కడుపులో పుట్టిన వారే నన్న సంగతి గుర్తించి ప్రవర్తించుకోవాలని హెచ్చరించారు. అమరావతిపై వైకాపా నాయకులు అవాకులు చవాకులు పేలుతే తాట తీయాల్సి వస్తుందన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్..

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా బక్రీద్ పండగ ఈద్గాలలో నిర్వహించారు. బక్రీద్ పండగ హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు 'ఈద్ ముబారక్'. త్యాగ బుద్ధిని,నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోంది. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పవచ్చు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలి. ముస్లిం సోదరులు నమాజ్ చదువుకొని ఒకరికొకరు అలింగనం చేసుకున్నారు. ముస్లిం సోదరులకుబక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు

సత్యవేడులో భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు.ముస్లింల పర్వదినం బక్రీద్ను పురస్కరించుకొని శనివారం మండలంలోని పలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.తమకు ఉన్న దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టాలన్న ధాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ పండుగ తెలియజేస్తుందని ఈ సందర్భంగా స్థానిక మసీదు ఇమామ్ షకీల్ అహ్మద్ఖాన్ తెలియజేశారు.ఇందులో భాగంగా సత్యవేడు పట్టణంతో పాటు దాసుకుప్పం,శిరణంబూదూరు,ఏఎంపురం గ్రామాల్లోని మసీదుల్లో సైతం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈదుల్ జుహా నమాజు చదివి దువా ప్రార్థనలు చేశారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో స్థానిక మసీదులో ఇమాం షకీల్ అహ్మద్ పవిత్ర ఖురాన్ సూక్తులను పఠించి అల్లా శాంతిసందేశాలను వినిపించారు. సమాజంలో దురాచారాలను రూపుమాపి,బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి.పేదప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్ పండుగ నిర్వహించుకుంటారని తెలిపారు.ముత్తవల్లి సుల్తాన్ బాయ్,కమిటీ సభ్యులు షాహ హమీద్, గప్పార్ బాయ్, పకృద్దీన్, హాకీబ్,జుబేర్ మౌలానా, మహ్మద్బాయ్ గ్రామస్తులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని కృషి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని సన్నారెడ్డి దయాకర్రెడ్డి అన్నారు. బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామాంచి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా పార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్రెడ్డి, కార్యదర్శులు కోలా ఆనంద్, మునిసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ 1 సంవత్సరాలుగా సేవ, సుపరిపాలన, అభివృద్ధి, వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు జిల్లా స్థాయిలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలనానరు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివాస్ను వీధివీధలో నివాళులు అర్పించాలన్నారు. ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేసిన దేశప్రజల అణచివేత దోరణి, మాట్లాడిన వారిని అన్యాయంగా జైలుకు పంపించడం వంటి విషయాలను నేటి ప్రజలకు తెలియాలన్నారు. ఈ కార్యక్రంమలో బీజేపీ నాయకులు ఎస్ఎస్ఆర్ నాయుడు, కండ్రిగ ఉమ, పనబాక కోటేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొన్న మాకులపల్లిలో యస్సిల ఆలయ ప్రవేశం

విశాలాంధ్ర - గంగవరం : మండలం లోని కీలపల్లి పంచాయతీ, పొన్న మాకుల పల్లె లో యస్సి లకు ఆలయ ప్రవేశం శనివారం కల్పించారు.తాహశిల్దార్ మాధవ రాజు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యం లో పొన్నమాకుల పల్లె గ్రామస్థులకు భారత రాజ్యాంగం మీద అవగాహన కల్పించి వారి వారి హక్కులను తెలియజేసి యస్సి లను బిసి లను కలిపి ఆలయ ప్రవేశం చేయించి నారు.భారత రాజ్యాంగం ప్రకారం అందరూ సమానమే ఎవరి హక్కులను ఇంకొకరు హరించరాదనీ,అందరూ కలసి మెలసి జీవించాలని ఉద్ఘాటించినారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలె),విసికె పార్టీ నాయకులు విజయ్ కుమార్,మునెప్ప, రవి కుమార్ తోట, దొర స్వామి, చంద్ర కుమార్,సుబ్రమణ్యం తది తరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు ప్రారంభం



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :' తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ కృష్ణస్వామివారు పద్మసరోవరంలో తెప్పపై మూడు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ కృష్ణస్వామివారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు.సాయంత్రం 6.30 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ కృష్ణస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ చలపతి ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వెబ్ కౌన్సిలింగ్ వద్దు.. మ్యాన్వల్ కౌన్సిలింగ్ ముద్దు

విశాలాంధ్ర-కార్వేటినగరం:వెబ్ కౌన్సిలింగ్ వద్దు.. మ్యాన్వల్ కౌన్సిలింగే ముద్దని ఉపాధ్యా సంఘనాయకులు శనివారం సాయంత్రం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేధిక ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మార్శీ భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెల 19,20వ తేదీలలో పాఠశాల విద్యాకార్యదర్శితో ఉపాధ్యాయ సంఘాలు జరిపిన చర్చిల్లో ఎస్జీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టాలని కోరడంతో అందుకు అంగీకరించడం జరిగిందన్నారు. కానీ ఎస్జీటీలకు నిన్న రాత్రి నుండి వెబ్ ఆప్షన్స్ ద్వారా కౌన్సిలింగ్ జరుగుతుందని చెప్పడం దారుణంగా ఉందని, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ఉల్లంగిచడమే అవుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎగ్జిటిలకు మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘ జిల్లా నాయకులు నాగేంద్రరాజు, సర్దార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గురవయ్య, శివాజీ, జగదీశన్, రఘురామకృష్ణ, వేణు, లక్ష్మీపతీ, మనోజ్కుమార్, హరి, సునీత, వాసు, గంగాధరం,ఈశ్వరయ్య పలువురు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్‌లోని శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం అన్ బిన్ సువడగల్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు చెన్నైకి చెందిన ఐ మేక్ యు సొల్యూషన్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు.ఈసందర్భంగా కోట,వాకాడు,చిట్టమూరు మండలాలకి చెందిన 30 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు కాగా వారికి సంస్థ ప్రతినిధులు పూజ సాయికుమార్ ఇంటర్వ్యూ నిర్వహించారు.అన్ బిన్ సువడగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ముఖ్యఅతిథిగా ఎస్సై పవన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఈఅవకాశం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు,అలాగే కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూ లకు వచ్చిన ప్రతి ఒక్కరిని సెలెక్ట్ చేయాలనీ కోరారు.ఆన్ బిన్ సువడగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇంకా అనేక విధాలైన జాబ్ మేళాలు నిర్వహిస్తామని,మూడు మండలాల ప్రజలు ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నీలం. సురేంద్ర రెడ్డి,చెందోడు మాజీ ఎంపీటీసీ బోధనపు.బాల సుబ్రమణ్యం,ఐ మేక్ యు సొల్యూషన్ సంస్థ ప్రతినిధులు పూజ,సాయికుమార్,న్యాయవాదులు పి.వి.రమణయ్య, సురేష్,దాసరి.అశోక్ కాంబ్లీ,జాబ్ మేళా కి వచ్చిన యువతీ యువకులుపాల్గొన్నారు.

సీఐకి అంత అత్యుత్సాహం ఎందుకండీ..?

తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందుపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :'సీఐ గారు.. మీకు అంత అత్యుత్సాహం ఎందుకండీ.. పసుపు పార్టీ బ్యానర్లు మీ కంటికి కనపడలేదా..? మీరు ఏమైనా ఆ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారా..? పోలీసు శాఖలో పనిచేస్తున్నారా..? ఈ రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో నెంబర్ వన్ సీఐగా కావాలని తపన పడుతున్నారా..? అందుకే వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌గా పెట్టుకున్నారా..? టీడీపీ నేతలు ఎవ్వరు పేరు చెడితే వారిపై కేసులు పెడతారు.. కళ్ల ముందే టీడీపీ గుండాలు రెచ్చిపోతుంటే అమాయకపు ప్రజలపై లాఠీ చార్జి చేస్తారు.. అలాంటపుడు ఖాకీ చొక్కా కాకుండా పసుపు చొక్కా వేసుకోండి.. మీరు చేస్తున్న అరాచకానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.. గుర్తుంచుకోండి..' అంటూ చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హెచ్చరించారు. చంద్రగిరి డీఎస్పీ కార్యాలయంలో శనివారం బాధితులతో కలసి సీఐ చిన్నగోవిందు, లింగేశ్వరనగర్ పంచాయతీలో గొడవలకు కారణమైన వారిపై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. డీఎస్పీ ప్రసాద్ కు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీ సర్పంచ్ ముసుకు కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా తన ఇంటి వద్ద శుక్రవారం రాత్రి జన్మదిన వేడుకలు జరుపుకుంటుండగా స్థానిక టీడీపీ మహిళా నేత హేమలత, ఆమె కుమారుడు చిట్టిలు సర్పంచ్ ఆయన ఫ్లెక్సీలను చించివేశారు. దీంతో తమ ఫ్లెక్సీలు ఎందుకు చింపుతున్నారని అడిగిన సర్పంచ్ కోటేశ్వరరావుతో పాటు అతని భార్య ముని పుష్పలపై దాడి చేశారు. దీంతో ఇరువర్గాల మద్యన వివాదం చోటు చేసుకుందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫిర్యాదు చేసిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా పల్లెల్లో ఏదైనా గొడవ జరిగితే పోలీసులు అక్కడకు వెళ్లి ఇరువర్గాలకు నచ్చజెప్పి వివాదం తీవ్రతరం కాకుండా శాంతియుత పద్ధతిలో అణచివేస్తారని, తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు మాత్రం అసలు గొడవ ఏమిటి..? ఎవ్వరు ఎవ్వరిపైకి దాడి చేశారు..? గొడవలకు గల కారణాలు ఏమిటి..? అన్న ప్రాథమిక సమాచారం తీసుకోక సర్పంచ్ ఇంటికి బర్తడే పార్టీకి వచ్చిన గ్రామస్తుల అందరిపై లాఠీ చార్జి చేయడం, అక్కడ టీడీపీ ఫ్లెక్సీలు అలాగే వుండగా, వైఎస్ఆర్‌సీపీ ఫ్లెక్సీలను బలవంతంగా తాను సీఐ అన్న విషయం మరచి ఆయనే చించివేయడం, తన సిబ్బంది చేత చించివేయించడం వంటి పనులు చేశారన్నారు.ఇటీవల వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్త ఒకరు ఏదో పోస్టు పెట్టారని అతనిపై కక్షకట్టి స్థానిక ఎమ్మెల్యే నాని ఒత్తిడి చేయడంతో అక్రమంగా అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్‌కు పంపించారన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలనే టార్గెట్‌గా పెట్టుకుని వేదింపులకు దిగుతున్న ఆ సీఐపై న్యాయ పోరాటం చేస్తామని, అంతకంటే ముందు ఆయన పైఅధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అంతకంటే ముందుగా తమ పార్టీ సర్పంచ్ ఫ్లెక్సీలు చించివేసి గొడవకు కారకులైన వారందరిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

జగన్‌రెడ్డిని సంఘ బహిష్కరణ చేయాలి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సాక్షి చానల్‌లో చర్చా కార్యక్రమాలుమాజీ ముఖ్య మంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి కన్ను సన్నలోనే జరుగుతున్నాయని అమరావతి మహిళల శీల హననం చేసిన జగన్‌మోహన్ రెడ్డిని సంఘం నుంచి బహిష్కరించాలని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ నివేదిత మోరె అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రుల కలల రాజధాని ప్రజా రాజధాని అయిన అమరావతి నిర్మాణ పనులు వేగం పుంచుకోవడం జీర్ణించుకోలేక మహిళలను కించపరిచే విధంగా సాక్షి ఛానలత్‌లో చర్చా కార్యక్రమం జరిగిందన్నారు. దీనికి జగన్‌మోహన్రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. అన్ని వర్గాల ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తూ తన అక్కసు వెళ్లగక్కుతున్నాని ఆరోపించారు. అమరావతి మహిళలపై నీచమైన ఆరోపణలు చేసిన వారిపైయ ఇందుకు కారణమైన జగన్‌మోహన్‌రెడ్డిపై, సాక్షి యాజమాన్యంపై మహిళా కమిషన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, మానవ భహక్కుల కమిషన్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. వారిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మిన్నల రవి, ఉమేష్‌రావు, మునిరాజయాదవ్, కోట చంద్రశేఖర్, వజ్రం కిషోర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సేవలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.

విశాలాంధ్ర-పూతలపట్టు :మండలంలోని కమ్మగుట్టపల్లెలో ప్రతి శనివారం నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమ్మగుట్టపల్లె గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు మండల నాయకులు, కమ్మగుట్టపల్లె గ్రామస్తులు పూలమాలు, దుశ్శాలువతో సత్కరించగా, మహిళలు మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు పూర్ణకుంభం స్వాగతంతో ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల టిడిపి అధ్యక్షులు దొరబాబు చౌదరి, కాణిపాకం మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఆలయ ఛైర్మన్ జైబాబు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాణిపాకంలో మొక్కలు నాటిన ఈవో పెంచల కిషోర్

విశాలాంధ్ర- పూతలపట్టు: ఐరాల మండలం స్వయంభు కానిపాకం శ్రీ వరసిద్ధ వినాయక స్వామి వారి దేవస్థానం డార్మెంటరీ హాల్ ముందు భాగం కాళీప్రదేశం నందు ప్రపం చ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దేవస్థానం ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం నిర్వహించడం జరిగినది .అధిక సంఖ్యలో దేవత వృక్షాలను నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈ ఈ వెంకటనారాయణ ,ఏ ఈ ఓ లు ధనుంజయ ,హరి మాధవరెడ్డి ,సి ఎస్ ఓ నాగేశ్వరరావు, సూపర్డెంట్ వాసు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు అర్చకులు వేద పండితులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దశేష వాహనంపై వైకుంఠనాధుడి అలంకారంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :'అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శనివారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వైకుంఠనాధుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు.ఆదిశేషుడు తన పడగ నీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు.వాహన సేవలో డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఆలయ అర్చకులు , శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై గోవిందరాజస్వామి వైభవం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు హనుమంత వాహనం పై భక్తులకు అభయమిచ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా ప్రసిద్ధిగాంచినవాడు హనుమం తుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్త్వాన్ని బోధించినట్టు ప్రాచీనవ్మాయం నుండి తెలుస్తోంది. బుద్ధి, బలము, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాడ్యం, వక్తృత్వం హనుమంతుని స్మరిస్తే లభిస్తాయి. శరణాగతికి ప్రతీ కగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతారు. అనంతరం ఉదయం 10.00 నుండి 11.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్ళతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు వసంతోత్సవం వైభవంగా జరగనుంది. అనంతరం శ్రీవారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు. రాత్రి 7 గంటలకు గజ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమి వ్వనున్నారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటి ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, విశేష సంఖ్యలో భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : బక్రీద్ పండుగ సందర్భంగా తిరుచానూరు శిల్పారామంలో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ నటరాజ డ్యాన్స్ అకాడెమీ తిరుపతి, ప్రముఖ నృత్య ఆచార్యులు తలారి రోజశ్రీ, సందీప్ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఆహ్లాదంగా సాగింది. భరతనాట్యం, కోలాటం, పాశ్చాత్య నృత్య రూపాలను ప్రదర్శించారు. పుష్పాంజలి పాటతో కార్యక్రమం ప్రారంభమై, శ్లోకాంజలి, మహా గణపతిం, కళ్యాణ రామ, వేయి నామలవడ, మహాలక్ష్మి కౌత్వం, భారతవేదమున, గోదారి గట్టుమీద, కోలాటం, జయ జనార్ధన, రబరి గజులు, నలపు నేరేదంటి వంటి నృత్యాలు నిర్వహించబడ్డాయి. నృత్య విద్యార్థులు పునీత్, మొక్షిత్, జస్వంత్, లాలన్ రాజ్, విహాన్, మైత్రి, ధనుశ్రీ, ధనుష్ణా, కుందనశ్రీ, వేదశ్రీ, అక్షయ, యశశ్విని, భవిష్య, యజ్ఞశ్రీ తదితరులు చేసిన నృత్యాలకు ప్రేక్షకులు చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. చివరగా ముఖ్య అతిథిని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ సన్మానించి నృత్యంలో పాల్గొన్న పిల్లలకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కళాకారులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో నృత్య శిక్షకురాలు తలారి రోజశ్రీ, సందీప్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారిన దళితుల తలరాత మారదా

- 35 సంవత్సరాలు అయినా నత్తం కండ్రిగ దళితవాడ నివాసులకు పట్టాలు ఎందుకు రాలేదు
- అధికారులు స్పందించకపోతే సిపిఐ పార్టీ తరపున ఇంటి స్థలాలను పంచుతాము
- సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ

విశాలాంధ్ర-పుత్తూరు: నగిరి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులోని నెత్తం కండ్రిగ దళితవాడలో నివాసం ఉంటున్న ఇళ్ళకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ శనివారం నత్తం కండ్రిక లోని దళితవాడ నందు ఆ గ్రామ నాయకులు మహేంద్ర యేసయ్య అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణగారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఇల్లులు నిర్మించుకొని సుమారు 60 కుటుంబాల జీవిస్తున్నారు ఎన్నికల్లో ప్రతిసారి మాకు ఓట్లు వేయండి మీకు ఇంటి పట్టాలి ఇప్పిస్తామని చెప్పి 30 ఏళు మోసం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తులు పేదలకు జవాబుదారీగా ఉంటూ వాళ్ల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆ విధంగా కాకుండా దళితులను ఒక ఓటు యంత్రంగా చూడడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఉంది ఇప్పటిక ఇప్పటికైనా ఆదికారులు స్పందించి నివాసమున్న స్థలాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, అలాగే ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కేటాయిం చాలని డిమాండ్ చేశారు దళితులు నివాసం ఉన్నచోట వాళ్ల సమస్యలను పరిష్కరించడంలో అధికారులకు ఎందుకు నిర్లక్ష్యము, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి స్థలాలు కేటాయించాలని లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు పంచి పెడతామని అధికారులను హెచ్చరించారు. వారు గొంతెమ్మ కోరికలు కోరలేదని వారు నివాసం ఉంటున్న స్థలాలకు పూరి గుడిసెలకు రెండు సెంట్లు పట్టాలు ఇవ్వాలని కోరడం కూడా తప్పేనా అని ప్రశ్నించిన నాయకులు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు పది సంవత్సరాలకు క్రితం ఇల్లులు నిర్మించుకొని నివసిస్తున్న వారికి ఆ స్థలంలోనే ఇంటి పట్టాలిస్తామని ప్రకటించినప్పటికీ అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోలేదు కావున వెంటనే అధికారులు నివాసం ఉంటున్న వారి ఇంటి పట్టాలి ఇచ్చి ఆరులైన వారికి ఇంటి స్థలాల కేటాయించాలని సిపిఐగా కోరుతున్నది. నత్తం కండ్రిక దళితవాడలో ఉన్న దళితులకు న్యాయం చేయాలని, ఈ సమస్య కుప్పయ్య మేరీ భారతి కాంచన ఐశ్వర్య కుండెమ్మ రాణి మేఘన మహిళలు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.30 నుండి 8.00 గంటల మధ్య మిథున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టం జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 5.30 నుండి 6.00 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేషపూజా కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజారోహణకార్యంలో గరుడారోహణం వీక్షించిన భక్తులు పునీతులు అవుతారని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది. టిటిడి పటిష్ట ఏర్పాట్లు: బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున టిటిడి పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నదానం, ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, పుష్పాలంకరణలు, క్షేత్ర మహిమను తెలిపేలా ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటుచేశారు. ఎస్వీ మ్యూజిక్ కళాశాల, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయ ప్రాంగణంలో ధార్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద

సంఖ్యలో విచ్చేసి స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని టిటిడి కోరుతోంది. అనంతరం ఉదయం 9.30 నుండి 11.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేపట్టారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ ఘనంగా జరుగనుంది. బ్రహ్మోత్సవాల్లో మొదటిదైన పెద్దశేష వాహన సేవ రాత్రి 7.00 నుండి 8.00 గంటల వరకు వైభవంగా జరుగనుంది. ఈ కార్యక్రమంలో టిటిడి డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవ రాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఏవీఎస్వో సతీష్ కుమార్ ఇతర ఆధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

9న నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ప్రారంభం

- 11న శంకుస్థాపనలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు
- యోగాంధ్ర కార్యక్రమం పై మరింత విస్తృతంగా అవగాహన కల్పించిచాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం నాడు విజయవాడ నుండి వర్చువల్ గా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను, జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను లాంచింగ్ చేయనున్నారని ర్యాండంగా ముఖ్యమంత్రి మాట్లాడే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ల నందు సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, సచివాలయ సిబ్బంది, నియోజక వర్గ అధికారులు పూర్తి అవగాహనతో విజన్ డాక్యుమెంట్ 2047 పై పూర్తి సమాచారంతో హాజరు కావాల్సి ఉంటుందని, జూన్11 న పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాల శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు ప్రజా ప్రతినిధులతో చేపట్టాలి, యోగాంధ్ర కార్యక్రమాలు రెట్టించిన ఉత్సాహంతో మరింతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్,తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య, డిఆర్ఓ నరసింహులు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తాసిల్దారులు సంక్షేమ మరియు డెవలప్మెంటల్ శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్లు పూర్తిస్థాయిలో ఉండాలని, పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలని తెలిపారు. ముఖ్యమంత్రి విజయవాడ నుండి నియోజక వర్గ, జిల్లా యాక్షన్ ప్లాన్ యూనిట్ల వర్చువల్ లాంచింగ్ చేయనున్నారని, ఈ నేపథ్యంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో మరియు నగరి నియోజకవర్గం సంబంధిత అధికారులు వారి నియోజకవర్గానికి సంబంధించిన విజన్ డాక్యుమెంట్ 2047 పూర్తి వివరాలతో సిద్ధంగా అందుబాటులో ఉంచుకోవాలని, జిల్లా ప్రధాన కేంద్రం నుండి ఇన్చార్జి మంత్రి మరియు రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా అధికారులు జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు వర్చువల్ గా హాజరుకానున్నరని తెలిపారు. అలాగే ఈనెల జూన్ 11వ తేదీన గడచిన ఒక సంవత్సరంలో వివిధ శాఖలలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వాటిని, శంకుస్థాపనకు సిద్ధంగా ఉన్న వాటి వివరాలను సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యేలకు అధికారులు తెలిపి వాటి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు పెద్ద ఎత్తున జరపాలని, అందుకొరకు సంక్షేమ మరియు అభివృద్ధి శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.